సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
బుధవారం 2 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



2లో

# పట్టాలు దళితులకు భూములు పెద్దలకా?

సర్వే నెం : 2199-p
పూర్తి విస్తీర్ణం : 4.95
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 0.0
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 4.95
భూమి స్వభావం : ప్రభుత్వ భూమి
శిస్తు (రూ.) : 2.36
భూమి వివరణ : మెట్ట
జల ధారము : బోరు
ఆయకట్టు విస్తీర్ణం : 0.0
ఖాతా నెంబరు : 1396
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 4.95
పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు) : దగ్గు మంజుల (శివశంకర్ రెడ్డి )
అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు) : దగ్గు మంజుల (శివశంకర్ రెడ్డి)
అనుభవ స్వభావం : డి.కె.టి
రిమార్క్కులు :



### -మా గోడు పట్టించుకునేది ఎవరు?

### -దళితుల భూములను దోచుకునేదే వాళ్ల పనా..

### -ఆడిస్తుంది ఎవరు ఆడుతున్నది ఎవరు,,,

2లో

### -దళితుల భూముల పైనే వారి గురా?

### -ఓబులవారిపల్లి లో పెద్దల చేతిలో దళితుల భూములు,,,

### -న్యాయం చేయాలంటున్న దళితులు,,,



బలమున్న వారితో పోట్లాడితే గెలుస్తామో లేదో తెలియదు కానీ బలహీనులను మాత్రం బెదిరిస్తే చాలు వారి ప్రాణాలతో ఆస్తులు కూడా మనవయితాయి. ఇలా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే పెద్దవారి భూములపై కన్నేస్తే ఆ భూములు చేజిక్కించుకోవడం చాలా కష్టం. అదే నిరుపేదలు దళితులయితే మాత్రం వారిని నయానో భయానో భయపెట్టి, అధికారులకు మామూలు ముట్టజెప్పి వారి భూములను ఇట్టే స్వాహా చేయొచ్చు. బలహీనులు కదా ఏమి చేయలేరు, మాట్లాడలేరు అనే అలసత్వము చిన్నచూపో తెలియదు కానీ, ఓబులవారిపల్లి మండలం లో మాత్రం దళితుల భూములను దోచుకున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు.

## పేదలకు ఇల్లు, తాగు నీరు, రహదారుల వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌ను కలిసి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజానీక మౌలిక విషయాలపై చర్చించుట నిమిత్తం రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి. జగన్మోహన్ రాజు మంగళవారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజలు సకాలంలో వర్షాలు కురవక నీటి కరువు వల్ల కొన్ని గ్రామాల్లో తాగునీటికి, ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పేద ప్రజలకు ఉండడానికి గూడులేక ఇబ్బంది పడుతున్నారని వారికి ఇల్లు కట్టించాలని, కొన్ని కొన్ని గ్రామాల్లో రహదారులు కూడా సక్రమంగా లేవని కావున ఇరు మండలాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా ఆయన కలెక్టర్‌ను కోరడం జరిగింది. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇరు మండలాల్లో తమ అధికారులతో సర్వే చేయించి అందరికీ న్యాయం చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలపడం జరిగింది.



# మమ్మల్ని ఎవర్రా ఆపేది...

### -మామూళ్ల మత్తులో ఇరిగేషన్,,, - మాకెందుకంటున్న రెవెన్యూ,,,,

### -కూచివారిపల్లి వద్ద రూపురేఖలు కోల్పోతున్న చెరువు

### -చెరువులను తవ్వేస్తున్న అక్రమార్కులు,,, చోద్యం చూస్తున్న అధికారులు,,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మమ్మల్ని ఎవరు రా ఆపేది అంటూ రాజకీయ నాయకులే కాదు చెరువుల నుండి మట్టిని తవ్వేసి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు కూడా బహిరంగంగానే పట్ట పగలే సవాళ్లు విసురుతున్నారు. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు ఉన్న రాజంపేట పట్టణంకు

మిగతా 2లో



# భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కలకడ, మేజర్ న్యూస్:** గ్రామాలలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలకడ మండలాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పెండ్లిమర్రి వాండ్ల పల్లెలో సర్వేనెంబర్ 984/4లో ఉన్న 0.04 సెంట్ల భూమిని తన పేరుతో ఆన్లైన్ చేయాలని వై. సుబ్బమ్మ ఇటీవల పిజిఆర్ఎస్ లో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా సదరు అంశంపై తాసిల్దారు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, రికార్డులను పరిశీలించి, దరఖాస్తుదారురాలుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సదరు భూమి వివాదంలో ఉందని తాసిల్దారు కలెక్టరుకు వివరించారు. ఇరు పార్టీలను పిలిపించి సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఫణికుమార్, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వో, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని ఎవర్రా ఆపేది..




**(మొదటి పేజీ తరువాయి)** ఆదుకొని ఉన్న చెరువులను, కుంటలను పట్టపగలే తవ్వేస్తూ ఆ మట్టిని రాజంపేట పట్టణం గుండానే తరలించకపోతున్న అటు ఇరిగేషన్ అధికారులు కానీ, ఇటు రెవిన్యూ అధికారులు కానీ ఏమో సార్ మాకు కనపడదు అనే డైలాగ్ మాదిరిగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మరి ఇంత బహిరంగంగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించుకోబోతున్న అధికారులు స్పందించడం లేదంటే అర్థం ఏంటో ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలుస్తోంది. ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేస్తే తాము వేరే సర్వేలో ఉన్నాం, సర్వే అయ్యాక వెళ్తాం అని చెప్పడం, లేదంటే మట్టిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులకు ఫోన్ చేసి అక్కడి నుంచి వెళ్లిపోమని చెప్పడం చూస్తుంటే మరి ఆ ఇరిగేషన్ అధికారికి మట్టిని అక్రమంగా తవ్వుకు వెళ్తున్న వారికి ఎంత సాన్నిహిత్యం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే ఆ ఇరిగేషన్ అధికారి ఇప్పటివరకు ఒక్క మట్టి ట్రాక్టర్లు కూడా పట్టుకొని సీజ్ చేసిన దాఖలాలు లేవు. ఇక రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే వారు తీరుకూడా ఇలాగే ఉంది. చెరువులను కాపాడాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులు వారు పట్టించుకోకపోతే మేమేం చేయాలి అంటూ సమాధానం ఇస్తున్నారు అంటే సంపూర్ణ మద్దతు అందిస్తూ అక్రమార్కుల దగ్గర భారీగా వసూలు చేసుకుని లాభ పడుతున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకునే సమయం అవసరం అధికారులకు లేదని, అందుకే అక్రమార్కులు మట్టిని ఇస్తారాజ్యంగా తరలించకపోతూ లక్షాధికారులు అవుతున్నారు. మరి చెరువుల కాపాడేందుకు ఉన్న అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు కానీ అక్రమార్కులకు మాత్రం అండదండలు పుష్కలంగా అందిస్తున్నారని ప్రజలు కోడైకొస్తున్నారు. మరి రైతులకు అయితే అన్ని అడ్డంకులు చెప్పే అధికారులకు అక్రమార్కులు దోచుకుంటున్న మట్టి కనపడలేదో లేక ఆ మట్టే కళ్ళల్లో పడి మసకబారాయో తెలియడం లేదు. మొత్తానికి కాపాడాల్సిన అధికారులే మామూళ్ల మత్తులో కనపడకుండా పోతున్నారు. చూడాలి రూపురేఖలు కోల్పోతున్న చెరువులను అధికారులైనా రక్షిస్తారెమో...

## పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టెల ఏర్పాటు

### -కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాలలో నీటి తొట్టెల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం సంబేపల్లి మండలం నాగిరెడ్డి పల్లెలో పశువుల తాగునీటి తొట్టె నిర్మాణానికి మరియు సేద్యపు నీటి కుంట ఫారం పాండ్ నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. పాడి రైతుల సమస్యల పరిష్కరించేందుకు, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందనీ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టి.. భూగర్భ జలాల వృద్ధికి కూడా ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గ్రామాలలో సేద్యపు నీటి కుంట ఫారం పాండ్లను విస్తృతంగా మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. రైతులు, గ్రామాలలోని ప్రజలందరూ ప్రభుత్వ చర్యలకు సహకరిస్తూ గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించే దుకు భాగస్వాములు కావాలి. అలాగే ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరత్నం, తాసిల్దారు, ఎంపీడీవో, మండల స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# పట్టాలు దళితులకు,, భూములు పెద్దలకా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు రెవిన్యూ విలేజ్ పేరు చెప్తే చాలు ఎక్కడలేని భూకబ్జాలు, ఆక్రమణలు తో రెవిన్యూ అధికారులు కూడా తలలు పట్టుకునే పరిస్థితి గుర్తొస్తుంది. అయితే పెద్ద ఓరంపాడు రెవెన్యూ గ్రామాన్ని పెద్దలకు ధారా దత్తం చేసి అనేకమంది అధికారులు కోట్లకు పడగలెత్తారు. అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అవినీతి అధికారులకు కాసులు ఆశగా చూపి కోట్ల రూపాయల భూములను అక్రమార్కులు కొల్లగొట్టారు. అయితే ప్రభుత్వ భూములతో పాటు దళితులకు పట్టాలి ఇచ్చిన భూములను కూడా నిబంధనలకు విరుద్ధంగా అధికారులు అండతో అక్రమ మార్గంలో రికార్డులను తయారు చేసుకుని దళితులను భయభ్రాంతులకు గురిచేసి వారి పేర్లతో ఉండవలసిన భూములను పెద్దల పేరుతో ఆన్లైన్ చేసుకొని ప్రస్తుతం భూమిని స్వాహా చేసేందుకు పెద్దలు రంగంలో దిగారు. మరి దళిత భూములను స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్న పెద్దలకు అండగా నిలుస్తున్న వారెవరో అర్థం కావడం లేదు కానీ పట్టాలు ఉన్న తమ భూముల్లో తాము అడుగుపెట్టలేక దళితులు పడుతున్న వేదన చూస్తే మాత్రం బాధ కలగక మానదు. అయితే సంబంధం లేని ప్రాంతాలలో ఎలా ప్రభుత్వ భూములు పెద్దల పాలు అయ్యాయో ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఆన్లైన్‌లపై విచారణ జరగాలి,,,**

పెద్దవరంపాడు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 2022,2198,2199 లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఆన్లైన్ ల పై విచారణ జరిపించాలని దళితులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. అసలు మాకు ఎప్పుడో ఇచ్చిన పట్టాలు మా దగ్గర ఉన్న మమ్మల్ని బెదిరించి బయటికి పంపించి, నిబంధనలకు విరుద్ధంగా పెద్దల పేరుతో ఆన్లైన్లో చేసుకుని పేదల కడుపు కొడుతున్నారని, ప్రస్తుతం దొంగ ఆన్లైన్ లతో మా భూములను చదును చేస్తున్నారని,





మరి దళితుల పేరుతో పట్టాలిచ్చి పెద్దలకు ఆన్లైన్ చేసి భూములను వారికి ధారా దత్తం చేసి అధికారులు పేదల పొట్ట కొడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని దళితులు కోరుతున్నారు.

**2199లో ఆక్రమణలు ఆపండి,,,**

పెద్ద వరం పాడు రెవిన్యూ గ్రామంలోని 2199 సర్వే నెంబర్లు తమకు పట్టాలి ఇచ్చి ఉన్నారని దళితులు తెలియజేశారు. ప్రస్తుతం ఈ సర్వే నెంబర్ లో వేరొకరు ఆన్లైన్ చేసుకొని భూమిని చదును చేస్తున్నారని, మరి స్తోమత లేక కూలి పనులు చేసుకుంటూ వచ్చిన దాంతో జీవిస్తున్న తమకు భూమి చదును చేసే స్తోమత కూడా లేదని, తమ భూమిని సాగు చేసుకోవాలంటే తమకు సంవత్సరాలు పడుతుందని, అందుకే వలస వెళ్లి మరి జీవిస్తున్నామని, మరి ఇదే అదనుగా తమ భూములను కాజేసి అక్రమ ఆన్లైన్లోతో తమ భూములలో తదును చేస్తున్న తీరుని చూస్తుంటే దళితుల భూములపై పెద్దలకు ఎంత ఆశ ఉందో అర్థమవుతుందని, ఇప్పటికైనా తమ భూములను తాము సాగు చేసుకునేందుకు అధికారులు సహకరించాలని, లేదంటే ఆందోళనకు దిగుతామని దళిత రైతులు హెచ్చరించారు.

## ఘనంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు,యుటిఎఫ్ నాయకులు**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి టి.భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సురేష్,జానీ,హరి,శ్రీకాంత్, లోకేష్,తులసి, శివ,సంజీవ్,శంకర,ప్రశాంత్ మణి తదితరులు కేక్ కట్‌చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి ప్రస్తుతం గుర్రంకొండ మండలం,మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడన్నారు. అత్యుత్తమ బోధనతో విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు ఆయన కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా యుటిఎఫ్ జిల్లా సెక్రటరీగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. అందరినీ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,సేవాగుణం ఆయన సొంతమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో తనదైన పాత్ర పోషిస్తున్న భాస్కర్ రెడ్డి విద్యారంగంలో భవిష్యత్తులో



మరిన్ని పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మైనర్ల చేతికి ద్విచక్ర వాహనాలు...పెరుగుతున్న ప్రమాదాలు





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మైనర్ తీయకుండానే వారిపిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వడంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. మంగళవారం బైపాస్ రోడ్డులో మైనర్లు అతివేగంగా ద్విచక్ర వాహనంలో వచ్చి ఎదురుగా వస్తున్న బషీర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ బషీర్‌తోపాటు ఆయన ఏడేళ్ల కుమారుడు జయాన్ గాయపడ్డారు. ఇదేచోట బైపాస్ రోడ్డులో అతి వేగంగా ద్విచక్ర వాహనాల్లో విన్యాసాలు చేసుకుంటూ చక్కర్లు కొట్టినట్లు పలువురు పోలీసులకు తెలిపారు. ద్విచక్ర వాహనాల్లో విన్యాసాలు చేస్తున్న మైనర్లను పోలీసులు అదుపు చేయలేకపోవడం పెద్ద సమస్యగా మారింది. జనవరి 26న కూడా ఇద్దర మైనర్‌బాలురు ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటన జరిగింది. అదేవిధంగా మంగళవారం కూడా సాఫ్ట్వేర్ ఇంజనీర్ బషీర్ ఆయన కుమారుడు ఏడేళ్ల బాలుడుని జయాన్ మైనర్ బాలులు అతివేగంగా విన్యాసాలు చేసుకుంటూ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ సంపతికోట బషీర్ ఆయన కుమారుడు ఏడేళ్ల బాలుడిని స్థానికులు హుటాహుటీన దిగువ బస్టాండులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఈ విషయంపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మైనర్ బాలు పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ విషయంపై సీఐ జీవన గంగానాథ్ బాబు మైనర్ బాలలకి ద్విచక్ర వాహనాలు ఇవ్వడంతో మైనర్ బాలుడు తల్లి తండ్రి పిలిపించి తల్లితండ్రులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులకు తెలిపారు.

## కుమార్తె వివాహనికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన బత్యాల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈనెల 11వ తేదీ జరగబోయే కుమార్తె మాధురి ప్రతీక్ వివాహ మహోత్సవానికి విజయవాడలోని ఆయన నివాసం నందు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి మా కుమార్తె వివాహానికి విచ్చేసి నూతన వధూవరుల జంటను ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గోమాతలకు పశువులకు పశుగ్రాసం వితరణ..



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండలో మహాశివుని గోమాతలు పశుగ్రాసం లేక ఆకలి కేకలు వేస్తున్నాయి. ఈ సంఘటనపై ఎద్దుల వారి పల్లి పంచాయతీ దండువారిపల్లెకు చెందిన గ్రామస్తులు మానవతా హృదయంతో చాలించారు. మంగళవారం గ్రామస్తులు తమ పశువుల నుండి కొంత వితరణ చేయగా ఆ పశువుల మేతను ట్రాక్టర్లో టిడిపి నాయకుడు రమణ మల్లయ్య కొండకు తరలించారు. ఈ వితరణ పై ఉపేందర్ రెడ్డి, ఏవో థామస్ రాజా లు స్పందించి గోమాతలకు పశుగ్రాసం అందించిన దండువారిపల్లె గ్రామస్తులు మూగజీవాలపై మానవత్వం ప్రదర్శించడంలో ఆదర్శప్రాయులని కొనియాడారు. గోమాతల పశుగ్రాస పంపిణీలో మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందించాలని ఎంపీడీవో తో పాటు టిడిపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు, మదనమోహన్ రెడ్డి, రా చెరువు అధ్యక్షుడు రామలింగారెడ్డి, గోపి దిన్ని మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ శంకర, శ్రీనివాసులు కోరారు.

## ఆర్.సీ.డి.ఎస్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలిగా దేవిరెడ్డి పద్మజా రెడ్డి


– శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్.సీ.డి.ఎస్) అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మదనపల్లి పట్టణానికి చెందిన దేవిరెడ్డి పద్మజా రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం ఆర్.సీ.డి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి నియామకపు జారీ చేశారు.ఈ సందర్భంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆర్.సీ.డి.ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమి ంచిన రాష్ట్ర అధ్యక్షులకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా నన్నారు.జిల్లాలో రెడ్డిజాతి ఐక్యత,శ్రేయస్సు కోసం అలుపెరగని కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.రెడ్డి కమ్యూనికేషన్ డెవ లప్మెంట్ సొసైటీ నియమ నిబంధనలను అనుసరించి,క్రమ శిక్షణతో అన్ని రెడ్డి సంఘాలను సమన్వయంతో,రెడ్ల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి,రెడ్ల ఐఖ్యతకు,రెడ్ల సమస్యలకు పరిష్కారం దిశగా నిస్వార్థంగా కృషి చేస్తానని ఆమెస్పష్టంచేశారు.ఇందులోభాగంగాఆర్.సీ.డి.ఎస్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన దేవి రెడ్డి పద్మజా రెడ్డికి పలువురు రెడ్డి కుల ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బావిలో గంగమ్మ జాతర

– అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జ్యోతి చౌక్ బస్టాండు నందు వెలసిన బావిలో గంగమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రజలు అమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులని తీర్చుకున్నారు.ప్రతి ఏడాది బావిలో గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.అదేవిధంగా ఈ ఏడాది సైతం అమ్మవారి జాతరను కన్నుల పండుగలా నిర్వహించారు.అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచింది. భక్తుల కోరిన కోరికలను అమ్మవారు నెరవేరుస్తుందని ప్రగాఢ విశ్వాసం.ఈ జాతరకు మండలం నుండే కాకుండా నియోజకవర్గ నుండి భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ అన్ని సౌకర్యాలు కల్పించింది.

## నేడు కూరగాయలు, పశువుల సంత వేలంపాట

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మేజర్ పంచాయతీ పశువుల సంత కూరగాయల సంత వేలంపాట నేటి మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు పిఓపిఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్య దర్శులు రామ్మోహన్ రామచంద్రలో తెలిపారు కూరగాయల వేలంపాటకు డిపాజిట్ మొత్తం 70000 పశువుల సంతకు డిపాజిట్ మొత్తం 25000 ఉదయం 10 గంటల నుండి ఒంటి గంటలోపు డిడి గాని నగదు రూపంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వారికి చెల్లించే రసీదు పొందవలెను డిపాజిట్ ఉన్నవాళ్లను వేలంలో డిపాజిట్లు దారులుమాత్రం పాల్గొనవలెను పాట పూర్తి అయిన తర్వాత ఎక్కువ పాట దారుడు పాట ఖరారైన దినం నుండి సాయంత్రం లోపల కరాలయం మొత్తంలో 75% అమౌంట్ చెల్లించవలెను పాడిన మొత్తం పై 5 పర్సెంట్ స్టాంప్ డ్యూటీ అదనంగా చెల్లించి అగ్రిమెంట్ పొందవలెను మార్చి 31 3 2026 తేదీ వరకు రుసుము లు వసూలు చేసుకునే హక్కులను కల్పించబడును మిగిలిన 25% అమౌంటు పాట పాడిన రోజు సాయంత్రం ఐదు గంటల లోగా చెల్లించవలెను అట్లు నిర్ణయింగబడువు లోపల నగదు మొత్తం చెల్లించలేని పక్షంలో డిపాజిట్ మొత్తం దండగ పద్దు కింద జమ చేయబడును ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు చేయబడదు వేలంపాటి ఆమోదించే తిరస్కరించే హక్కు గ్రామపంచాయతీకి కలదు కూరగాయల మార్కెట్ వేలం టెండర్ ఫారం విలువ 500 పశువుల సంత ఫారం విలువ 300 చెల్లించవలెను టెండర్ ఫారం డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వబడదు పాట దక్కించుకున్న వారు సంతలో కూరగాయలు వ్యాపారుల వద్ద పచ్చిక ఎత్తరాదు తీసుకొన రాదు అట్లు తీసుకున్న ఎడల సంతవేలం రద్దుచేసి డబ్బు వాపస్ ఇవ్వబడును అని అధికారులు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలకు తెలియజేయ దం ఏమనగా,నేడు అనగా 2.4.2025, ఉదయం 8.00 గంటల నుంచి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఒంటిమిట్ట టౌన్, మాధవరం, మంటపంపల్లె మరియు తదితర గ్రామాలకు, అలాగే సిద్ధవటం టౌన్, భాకారాపేట, జ్యోతి తదితర గ్రామాలకు అంతరాయము ఉంటుంది. కారణం ఏమనగా, ఒంటిమిట్ట లోని 132 కేవీ సబ్ స్టేషన్లో మరమ్మతులు చేయడం కోసం విద్యుత్ సరఫరానిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు సహకరిం చాలని కోరుతున్నాము. సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒంటిమిట్ట తెలిపారు

## మునిసిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్




**రాజంపేట మేజర్ న్యూస్:**ఆప్కాస్ విధానం రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఆప్కాస్ విధానం రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం రాజంపేట స్థానిక పురపాలక కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు గత 23 సంవత్సరాలుగా ఆప్కాస్ విధానంలో పనిచేస్తూఉండేవారిని, వారిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆప్కాస్ రద్దు చేసికార్మికులనుకాంట్రాక్టు ప్రాతిపదికన నియమించాలని చూస్తోందని, దీనివల్ల కాంట్రాక్టర్లకు లాభాలు తప్ప కార్మికులు నష్టపోతారని ఆవేదన చెందారు.ఇప్పటికైనారాష్ట్రప్రభుత్వంపునరాలోచించి మునిసిపల్ కార్మికులను రెగ్యులర్ చేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, కోశాధికారి లక్ష్మీదేవి, నాయకులు ఓబయ్య, ప్రసాద్, రమణ, ప్రమీల, బాలాజీ, శీను, రమేష్ బాబు పాల్గొన్నారు.


## త్రాగునీరు లేక ఇబ్బందులు

**లక్కిరెడ్డిపల్లి,మేజర్‌న్యూస్:** లక్కిరెడ్డిపల్లె మండలంలోని దప్పేపల్లి గ్రామ పరిధిలోని కొండవాండ్లపల్లి త్రాగు నీటి సమస్య ను పరిష్కరించాలని మంగళవారం సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు స్థానిక బోరు మోటర్ దగ్గర నిరసన తెలియజే శారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వీటి పైన అధికారులు ప్రజా ప్రతినిధులు తెచ్చుకొని పాపాన పోలేదని వారన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, రఫీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జెండా ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోటకొండ ఎగువ సుగాలి తాండ లో బిజెపి జండా స్తంభం ధ్వంసం పై మంగళవారం కూటమి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొన్నాళ్ల క్రితం ఎగువ సుగాలి తండాలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్ర నాయక్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఏర్పాటు చేసి పతాకావిష్కరణ గావించారు. గత రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బిజెపి దిమ్మె ధ్వంసం చేసి జెండా కర్రతో సహా మాయం చేశారు. ఈ విషయమై మంగళవారం రాజేంద్రనాయక్, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు కాలా నారాయణ, గురుమూర్తిలు సంఘటనా స్థలానికి చేరుకొని జెండా ధ్వంసం చేయడంపై నిరసన వ్యక్తం చేసి కొందరు దుండగులు చేసిన పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే ఓర్వలేని ప్రత్యర్థులు ఇలాంటి దురాగతానికి పాల్పడ్డారని భవిష్యత్తులో ఇలాంటి చర్య పునరావృతమైతే కూటమి ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కూటమి ఐక్యత వర్ధిల్లాలి నినాదాలు చేసి తంబళ్లపల్లె ఎస్సై లోకేశ్ రెడ్డికి లిఖితపూర్వపు ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి, కూటమి నాయకులు శివ నాయక్, నాగరాజు నాయక్, వీరభద్ర నాయక్, మల్లికార్జున, జై భీమ్ పార్టీ నాయకుడు కోన భాస్కర్, వెంకటేష్, వైవి రమణారెడ్డి, సమర, డాన్స్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ

- ఏఎస్ఐ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది - జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** :అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన మదనపల్లి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చంద్రయ్య ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హాజరై పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, పి.చంద్రయ్యకు శాలువ,పులమాలవేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏఎస్ఐ చంద్రయ్య పోలీసు శాఖలో అంకితభావంతోవిశేషసేవలుఅందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందిం చారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీవిరమణపొందినఏఎస్ఐసుమారు38 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలుఅందించారనిఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబసభ్యులతోఆరోగ్యంగా,ఆనందంగాగడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,భరోసాఇచ్చారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. అదనపు ఎస్పీ(అడ్మిన్) వెంకటాద్రి,ఏఓ. బి.క్రిష్ణుడు, ఆర్ఐలువి. జె. రామక్రిష్ణ,యం. పెద్దయ్య,మదనపల్లిట్రాపిక్ఇన్స్పెక్టర్, మోహన్ కుమార్,ఇతర పోలీసుఅధికారులు, పోలీసుసిబ్బంది,మహిళా పోలీసు లు, పదవీ విరమణ పొందినఏఎస్ఐకుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బ్యాడ్మింటన్‌లో రాజంపేట జట్టు విజేత




**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు రెండు రోజులపాటు ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో స్మషర్ గ్రూప్ సభ్యులు నిర్వహించారు. ఇందులో సుమారు 40 కి పైగా జట్లు జిల్లా నలుమూలల నుండి పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నందలూరుకు చెందిన మోహన్ , మస్తాన్ జట్టు మరియు రాజంపేటకు చెందిన రాఘవేంద్ర వర్మ, రాజు జట్టు తలపడి రాజంపేట జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జయ భాస్కర్ రావు ఇరు జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి పోటీ తత్వం ను అలవారుచుకొవానికి చాలా దోహదపడుతుందని, గెలుపు ఓటములు అనేవి సహజం అని, దేనినైనా క్రీడాకారులు ఒక మంచి వాతావరణంలో స్వాగతం పలకాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్మాషర్స్ గ్రూప్ సభ్యులు ఎస్. ఐ. శ్రీధర్ బాబు మాట్లాడుతూ మా గ్రూప్ లోని రవి శంకర్, మూర్తి, డాక్టర్ హీరెందర్ సింగ్, అడ్వకేట్ మోహన్, అఖిల్ , రాఘవ, అభినయ్, మరియు సభ్యులు కలిసి కట్టు గా ఈ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ను విజయవంతంగా నిర్వహించామని చిన, పెద అని లేకుండా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.




# నిరాడంబరంగా లక్ష్మీపతి స్వామి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీ,గూగూటి కోనలోని బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి జన్మదిన వేడుకలు మంగళవారం నిరాడంబరంగా జరిగాయి. ఇందులో భాగంగా సీఐ జీవన్ గంగానాథ్ బాబు లక్ష్మీపతి స్వామిని పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించడంలో లక్ష్మీపతి స్వామి ముందుంటారన్నారు. అదేవిధంగా గూగూటి కోనను ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలలో లక్ష్మీపతి స్వామి ముందుంటారనికొనియాడారు. సమాజ శ్రేయస్సుకై పరితపిస్తున్న పగడాల లక్ష్మీపతి స్వామి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పగడాల లక్ష్మీపతి స్వామికి తంబళ్లపల్లి నియోజ కవర్గంలోని రాజకీయ నాయకులు, ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.


# భూమి పూజ చేసిన టిడిపి శ్రేణులు

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ఎర్రగుంట్ల పల్లి గ్రామం ముడుపులు వేముల పల్లెలో పశువులు మూగ జీవాల కోసం త్రాగునీటి తొట్టెను టీడీపీ శ్రేణులు, పిడి వెంకట రత్నం ఘనంగా భూమి పూజ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు మండలానికి వేసవికాలం మూగ జీవాలకు నీరుఅందించడానికికేంద్ర ప్రభుత్వ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పీలేరు మండలానికి 27 తొట్టెలుగాను ఒక్కొక్కతొట్టెకు33000సాంక్షన్ అయ్యాయని అన్నారు. రైతులు, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారంలోపు పూర్తి చేయాలని పిడి వెంకట రత్నం తెలిపారు. ఆ క్రమంలోనే పంచ ప్రాధాన్యాల పేరుతో భూగర్భ జలాలు అభివృద్ధి, తమ భూముల్లో ఉన్న బోర్లు శాంత పడటానికి ఫారంఫండ్స్‌కిందగుంతలు పూడిక తీయడం, నీటిని నిల్వ ఉంచడం, లాంటి పథకం కూడా రైతులకు వర్తిస్తుందని పలు రకాల పంటలు పండించే రైతులు, మామిడి చెట్లు ఉన్న రైతులకు నీటి నిల్వకు ఉపయోగపడుతుందని వాటిని సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. నీటి తొట్టెల నిర్మాణం వీలైనంత వరకు త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో శివ శంకర్,ఏపీవోఅశోక్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మహిళలు ఉపాధిహామీకూలీలుతదితరులు పాల్గొన్నారు.




# హామీ నెరవేర్చిన నారా లోకేష్ బాబు

ఇచ్చిన మాట ప్రకారం జ్ఞానసాయికి పెన్షన్ పంపిణీ...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలం వేపూరికోట పంచాయతీ బత్తలాపురం కి చెందిన రమణప్ప మరియు సరస్వతీల కుమార్తె జ్ఞానసాయి కి 2016 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాలేయమార్పిడి ఆపరేషన్ ప్రభుత్వం తరఫున జ్ఞానసాయికి ఆపరేషన్ జరిపించారు. ఎన్నికల ముందు మన మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కార్యక్రమంలో లోకేష్ వద్దకు జ్ఞానసాయి తల్లితండ్రులు తమ కుమార్తెకు పింఛన్ ఇప్పించమని అర్జీ పెట్టుకోగా మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కచ్చితంగా పెన్షన్ ఇప్పిస్తామని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం 1ఏప్రిల్2025 నుండి జ్ఞానసాయికి పెన్షన్ మంజూరు చేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి బత్తలాపురంకు స్వయంగా వెళ్లి జ్ఞానసాయికి మొదటి నెల పింఛను రూ.10000/-అందజేశారు. ఇందుకు జ్ఞాన సాయి తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వానికి నారా లోకేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్తసీడ్‌మల్లికార్జుననాయుడు, ఎండిఓ హరి నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో సామాజిక పెన్షన్ల పంపిణీలో దేశచరిత్రలో సరికొత్త అధ్యాయం



**– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం మదనపల్లి గ్రామీణ మండలం,మున్సిపల్ పరిధిలో పరిధిలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.నీరుగట్టువారిపల్లి వివేకనంద మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 8 గంటలకే మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వృద్ధాప్య పెన్షన్లను పంపిణీ చేశారు..అనంతరం కోళ్లబైలు టు పంచాయతీ పరిధిలోని ఉర్దూ స్కూల్ వద్ద పెన్షన్లను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సచివాలయ సిబ్బందితో పంపిణీ చేశారు.రెండో వార్డు పరిధిలో తెలుగుదేశం నాయకులు రఘుపతి నాయుడు ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేశారు.ఒకటో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున నాయుడు,డాన్స్ రెడ్డెప్ప,యర్రబల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేశారు.కోళ్లపై 1 పంచాయతీలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు నాయుడు,రెడ్డి రాయల్,చలపతిలతో కలసి వృద్ధాప్య పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలుపుకుంటూ నాలుగు వేల రూపాయలు పెన్షన్లు వికలాంగులకు ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచిన నగదును ఒకటో తేదీలోపే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టడం చాలా సంతోషమన్నారు.గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన మాటల నిలుపుకోలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలకు తీవ్రంగా నష్టం చేశారని గుర్తు చేశారు.సూపర్ సిక్స్ పథకాలలో మూడు ఉచిత సిలిండర్లు,రైతుల భూముల చట్టాలపై ఆంక్షలు తొలగించడం, పెంచిన పెన్షన్లను ఒకటో తేదీలోపే అందించడం వంటి కార్యక్రమాలు అందించి మాట నిలుపుకున్న నాయకుడుగా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకుంటున్నారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంఠ,మోడెం సిద్ధప్ప, బొమ్మిశెట్టి పురుషోత్తం,పవన్,మూడో వార్డు ఇన్చార్జి శ్రీనివాసులు, తలకాయల శ్రీనివాసులు,జాఫరన్నిషా,మల్లికార్జున నాయుడు,సీతక్క యుగంధర్,కత్తి లక్ష్మన్న,బాలప్ప వెంకటరమణ,గురు మంచూరు,సోనీ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనిషి జీవించడానికి చెట్లు అత్యంత ఆవశ్యకం

**నాలుగు సంవత్సరాల ముందు చెట్లు నాటి ఆ చెట్లు నీడ కింద సేధా జరుగుతున్న విద్యార్థులు**



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పర్యావరణ ప్రేమికులు చిట్వేలులో చెట్లను సంరక్షించడానికి తమ వంతుగా ప్రయత్నం చేస్తూ ఉన్నారు పుట్టినరోజు నాడు మొక్కల నాటి వాటిని కచ్చితంగా సంరక్షించే బాధ్యత తీసుకుంటూ కొంతమంది తమ పాత్రను పోషిస్తూ ఉంటే యువ పారిశ్రామికవేత్త పద్మావతి పాఠశాల అధినేత కొత్త పద్ధతిలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నారు ప్రతి చెట్టు తల్లి లాంటిదని తల్లి మీద మనకు ఎంత ప్రేమ ఉందో చెట్టు మీద కూడా అంతే ప్రేమ ఉండాలని ఆ చెట్టులో తల్లిని చూడాలని ఇలాంటి సంస్కృతిని పద్ధతిని ఆలోచనను ప్రజలలో అభివృద్ధి చేయగలిగితే కచ్చితంగా వారిలో మార్పు వస్తే చెట్లకు వారి ఇచ్చే ప్రాముఖ్యత వల్ల సమాజనికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్ మరియు శ్రీ పద్మావతి స్కూల్ డైరెక్టర్ మాదినేని నరేష్ కలసి పాఠశాల చిన్నారులకు మూడు సంవత్సరాల క్రితం తమ ప్రాంగణంలో నాటిన మొక్కలను విద్యార్థులకు చూపిస్తూ నేడు వృక్షాలై మనకు చల్లని నీడనిస్తూ ప్రాణవాయువనిస్తున్నాయని, పరీక్షల సమయంలో ఈ చెట్ల క్రింద కూర్చుని విద్యార్థుల ప్రిపరేషన్ అయిన సందర్భాన్ని గుర్తు చేస్తూ మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు, కాలక్రమేణా జనాభా పెరిగే కొద్దీ కాలుష్యం పెరిగి ఓజోన్ పోరా దెబ్బతినే అవకాశం ఎక్కువ ఉందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఒక్కో మొక్కను నాటి సంరక్షించాలని ఏప్రిల్ ఫూల్ కాదు ఏప్రిల్ కూల్ చేయాలని నేటి మొక్కలే రేపటి వృక్షాలని, నేటి బాలలే భావిభారత పౌరులని హితవు పలికారు, తదనంతరం చిన్నారులకు పుచ్చకాయ పోషక విలువలను వివరిస్తూ, వేసవికా లంలో నీరు మరియు తాజా పండ్ల రసాలు త్రాగాలని తద్వారా డిహైడ్రేషన్ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేసి పుచ్చకాయ ముక్కలను పిల్లలందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాదినేని నరేష్ మాట్లాడుతూ సందర్భాన్ని బట్టి వినూతనంగా సమాజ హితం కొరకు ఏదో ఒకటి చేయాలనే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి గాడి ఇంతియాజ్ అహ్మద్ అని, ఇలాంటి వారిని వెన్ను తట్టి ప్రోత్సహిస్తే ఇతరులు కూడా ప్రేరణ చెంది సమాజాభివృద్ధి కొరకు పాటు పడడానికి ముందుకు వస్తారని తెలుపుతూ, తమ పాఠశాలకు విచ్చేసి వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందిం చారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి హై స్కూల్ పాఠశాల డైరెక్టర్ మాదినేని నరేష్ సి.హెచ్.ఎస్ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.


# విద్యలో వశిష్టకు ప్రత్యేక స్థానం

**ప్రొఫెసర్ కె రఘుబాబు**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** విద్యుతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరవచ్చునని యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ డీన్ ప్రొఫెసర్ కే రఘుబాబు అన్నారు. మంగళవారం కోడూరు పట్టణంలోని ప్రైవేట్ కళ్యాణ మండపం నందు శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాల ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ రఘుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతో అనంత స్థాయికి చేరవచ్చు నని ఆయన అన్నారు. విద్యార్థులు విద్యలో ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి వారి భవిష్యత్తును చేర్చవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా రైల్వే కోడూరులో వశిష్ట డిగ్రీ కళాశాలకు చక్కటి పేరు ఉందని చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఈ కళాశాలలో ఎంతో ముఖ్యంగా సంబంధిత కళాశాల సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలతో ఉత్తీర్ణతై వారి అభ్యున్నతికి కృషిచేసి కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రత్యేకంగా విద్యార్థులు చదువును క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రఘుబాబు ఆకాంక్షించారు.అదే విధంగా ప్రిన్సిపాల్ నారాయణ వర్మ మాట్లాడుతూ తమ కళాశాల ప్రారంభించి దాదాపు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ఘనంగా ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేశామని అన్నారు. కళాశాలలో చదువుతోపాటు ఫలితాలు కూడా విజయవంతంగా తమ విద్యార్థులు ప్రత్యేకతను చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫీస్ నుంచి మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్స్ ఎం శీను శరత్ రేవతి ప్రభాకర్ శ్రీ రాములు కిరణ్ నాగమణి మహేశ్వరి చంద్రశేఖర్ రామంజి రెడ్డీశ్వర కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రొఫెసర్ రఘుబాబును ఘనంగా పూలమాలలతో శాలువాలతో సన్మానించారు.

# వేసవిలో పశువుల నీటి తొట్ల నిర్మాణం ఎంతో ప్రయోజనకరం



**వీరబల్లి ,మేజర్‌న్యూస్ :** వేసవిలో పశువుల కోసం నిర్మిస్తున్న నీటి తొట్లు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని మండల టిడిపి అధ్యక్షులు ఏం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. వీరబల్లి మండలంలో వీరబల్లి, గడికోట గ్రామపంచాయతీలలో మంగళ వారం కూటమి నాయకులు, అధికారులతో కలిసి నీటి తొట్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్ర ఎండలతో పశువులకు అందుబాటులో నీరు లభించక ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్లు నిర్మించేందుకు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. మండలంలో సుమారు 36 పైగా నీటి తొట్లు మంజూరయ్యాయని చెప్పారు. వీటిని పశువులు అధికంగా ఉండే ప్రాంతాల్లో ,అవి సంచరించే ప్రాంతాల్లో నిర్మించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రెడ్డిప్ప రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఏపీవో చంద్రకళ, ఈసీ ఆంజనేయులు ,గ్రామ కమిటీ అధ్యక్షులు రాజరాజు ,ఆంజనేయులు రెడ్డి, ప్రసాద్ రాజు ,జనసేన కన్వీనర్ వెంకటేష్ ,బిజెపి నాయకులు నరేంద్ర, సీతారామరాజు, ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ రాజు,జనమేజయుడు, సాయి రాజు ,పవన్ కళ్యాణ్ ,మధు, వెంకటరమణ ,భాస్కర్ ,మణికంఠ, నాని ,రఫీ, లక్ష్మిరెడ్డి ,అబ్బయ్య, రామ్మోహన్, టెక్నికల్ అసిస్టెంట్ ,ఫీల్డ్ అసిస్టెంట్ లుపాల్గొన్నారు.

# బెట్టింగ్ వ్యతిరేకంగా పోస్టర్లు ఆవిష్కరణ...మద్దెల.అమృత్




**కేవిపల్లి మేజర్ న్యూస్ :** బెట్టింగ్ ఒక విష వలయం అని బెట్టింగ్‌కు విద్యార్థులు, యువత, ప్రజలు దూరంగా ఉండాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ యువత సరదా కోసం కూడా బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు అని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్ ల నిర్వాహకులు మొదట లాభాలు చూపించి సర్వం దోచేస్తారని తెలిపారు. బెట్టింగ్ అనేది సరదాగా మొదలై పోను పోను వ్యసనంగా మారుతుందని ఎద్దేవాచేశారు.బెట్టింగ్ వేసిన వారితోపాటు వారి కుటుంబాలను సైతం ఆర్థికంగా బలహీన పరుస్తుందని తెలిపారు. అదేవిధంగా బాధ్యతగల యువకులుగా ప్రజలకు బెట్టింగ్ నష్టాలపై అవగాహన కల్పించి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సి.సాయి సంపత్ కుమార్, అఖిల్, దినేష్, లోకేష్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.భానుగోపాల్ రాజు

**వీరబల్లి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసాపెన్షన్ల పంపిణీరాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సాం ర్యంలో మంగళవారం వీరబల్లి మండల కేం ద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మం డల టిడిపి అధ్యక్షులు ఎం. భాను గోపాల్ రాజు ,మండల సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మిరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజ నేయులు రెడ్డి, బిజెపి నాయకులు నరేంద్ర, జనసేన మండల కన్వీనర్ వెంకటేష్, పెద్ద సుబ్బయ్య, బిగ్ బాస్, నరసింహ తెలుగు యువత నాయకులు సాయి రాజు, పవన్, నాని రాయల్, రఫీ,మని, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రామాపురం మండలానికి 39 నీటి తొట్లు మంజూరు



**రామపురం మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో మండలంలోని 13గ్రామ పంచాయతీ లలో పశువులకు దాహార్తి తీర్చడానికి 39 నీటి తొట్లు మంజూరైనట్లు ఉపాధి హామీ ఎ పిఓ పెంచలయ్య తెలిపారు. మండలంలోని నీలకంఠరావుపేట గ్రామంలో నీటి తొట్టికి ఆయన ఈసీ శివయ్య తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మంజూరైన నీటి తొట్లను ఈనెల1వ తేదీన పనులు ప్రారంభించి10 తేదీ లోపు నిర్మాణం పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు ప్రస్తుత వేసవి సీజన్లో పశువుల దాహార్తి తీర్చడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు . నీటి సంరక్షణకోసం భూగర్భ జలాల వృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషిచేస్తుందన్నారు సేద్యపు నీటి కుంటల్లో ఫారం పాండు నిర్మించుకొని భూగర్భ జలాల వృద్ధి చేసుకుందాం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహబూబ్ బాషా టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పెంచల్ రెడ్డి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన బత్యాల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈనెల 11వ తేదీ జరగబోయే కుమార్తె మాధురి – ప్రతీక్ వివాహ మహోత్సవానికి విజయవాడలోని ఆయన నివాసం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి కుమార్తె వివాహానికి విచ్చేసి నూతన వధూవరుల జంటను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో డ్రైవర్‌కు జైలు శిక్ష

– మూడు లక్షల జరిమానా

**రామాపురం మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో సుమో డ్రైవర్ సత్య మోహన్ కు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష మూడు లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి ఎర్రచందనం కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు ఎఫ్ ఎస్ ఓ భరణి కుమార్ తెలిపారు పాలకొండలోని రాయచోటి రేంజ్ వంగిమల్లసెక్షన్‌సరస్వతిపల్లెబీట్‌లోనిపత్తి కనుమ రస్తాలో 2019 మే నెల17నసుమోలోఅక్రమంగా4 ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా పట్టుబడిన కేసులో తిరుపతి ఎర్రచందనం కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష మూడు లక్షలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు ముద్దాయిని పట్టుకున్న కేసులో అప్పటి ఫారెస్ట్‌అధికారులు ఎఫ్ ఎస్ ఓ శ్రీరాములుఎఫ్‌బిఓలు భరణి కుమార్ రఘుపతి రాజు కృష్ణ ప్రసాద్ ఉన్నారు.




# పండ్ల తోటలలో ఉద్యాన అధికారుల సాంకేతిక సూచనలు పాటించాలి

ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఉద్యాన పంటలలో ముఖ్య భాగమైన పండ్ల తోటలైన మామిడి, చీని,నిమ్మ, దానిమ్మ, పుచ్చ మరియు దోసకా యాలలో ఉద్యాన శాఖ/వైస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం అందచేస్తున్న సాంకేతిక సూచనలను పండ్ల తోటలు సాగు చేసే రైతులు తప్పక పాటిస్తే అధిక ఉష్ణోగ్రతలు,గాలులు,చెదురు మొదురు వర్షాలు వంటి ప్రతికూల వాతావరణ మార్పులు ఏర్పడినప్పుడు మంచి దిగుబడిని పొందుతూ పంటను సమర్ధవంతంగా కాపాడు కోవచ్చు. మామిడి: ఈ సంవత్సరం మామిడి లో పూత ఆలస్యంగా రావటం వలన పిందే కట్టడం అనుకున్న స్థాయిలో లేనప్పటికి,ఏర్పడిన పిందేను కాపాడుకోవటానికి ప్లానోఫిక్స్ ఏ2 మీ.లి.10 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉన్నప్పటికీ బాక్టీరియా బంక తెగులు నివారణకు బ్లీతోస్ ఏ 3 గ్రా ప్లాంటమైసిన్ ఏ 0.2 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు,అధిక గాలులు వలన కాయ దెబ్బతిన కుండా ఫ్రూట్ కవర్స్ తో సంరక్షించు కుంటే కాయ నాణ్యతగా ఉండీ మంచి ధర పలికే అవకాశం ఉంటుంది. 50% సబ్సిడీ తో ఉద్యాన శాఖ ఫ్రూట్ కవర్స్ను అందచేస్తుంది. చీని,నిమ్మ : ప్రస్తుత సీజన్లో చీని,నిమ్మ లో కాయ బఠాణి నుండి మార్బల్ సైజు ఉన్నప్పుడు తామరపురుగు లేదా నల్లి ఆశించినప్పుడు ఫ్రైప్రోనిల్ ఏ2 మీ.లి మరియు డైకోఫాల్ ఏ 1. మీ లి లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అలాగే కాయ నాణ్యత పెరగడానికి 13:0:45ఏ10 గ్రా ఫార్ములా–4 ఏ 3గ్రా లీటర్ నీటికి కలిపి వాడుకోవాలి. నీటి తడులు మరియు ఎరువులు సమపాలనలో అందిస్తూ సేంద్రియ ఎరువులు,ట్రైకోడెర్మా,సూడోమోనాస్ వాడటం వలనవేరుకుళ్లు తెగులును అరికట్టవచ్చు .దానిమ్మ: మార్చి నుండి మే నెలలో చెదురు మొదురు వర్షాల వలన బాక్టీరియా ఆకు మచ్చ తెగులు ఆశించి దిగుబడి మరియు నాణ్యతను గణనీయంగా దెబ్బతీస్తుంది. దీని నివారణకు కోసైడ్ ఏ 3 గ్రా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. దానిమ్మ లో కూడా ఫ్రూట్ కవర్స్ వాడటం వలన నాణ్యత పెరుగుతుంది. అరటి:– ప్రస్తుతం అరటి గెలలు వేసి కొత్త దశకి చేరుకుంటున్నందున డ్రిప్ ద్వారా పోటాష్, కాల్షియమ్ నైట్రేట్ ఎరువులు మరియు సూక్ష్మ పోషకాలు అందించాలి. అరటి గెలలకు కూడా బంచ్ కవర్స్ ఏర్పాటు చేసుకుంటే తామరపురుగు సోకదు. అలాగే ఎక్కువ గాలుల నుండి అరటి చెట్లను కాపాడుకోవటానికి పోట్లు ఏర్పాటు చేసుకుంటే గెలల మీద ఉన్న చెట్లు పడిపోకుండా కాపాడుకోవచ్చుపుచ్చ,దోస:– పుచ్చ,దోస పిందె మరియు కాయ ఎదుగుదల దశలో ఉంది. డ్రిప్ ద్వారా పోటాష్ ఎరువులని సమపాలన లో అందిస్తూ సూక్షపోషకాలైన బోరాన్,కాల్షియమ్ నైట్రేట్ వాడటం వలన కాయ పగుళ్లు లేకుండా మంచి సైజు,నాణ్యత పెరిగి మంచి ధర లభించే అవకాశంఉంటుంది. ఉద్యాన పంటలలో సాంకేతిక సలహాలు,సూచనలపైనా రైతు సేవ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి శిక్షణ అందించటం జరుగుతుంది. ఉద్యాన రైతులు వారి సంబంధితరైతుసేవకేంద్రాలలోనిసిబ్బందిని కలిసి సలహాలుపొందవచ్చు. మెరుగైనయాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడిని పొందాలని ఉద్యాన ఉద్యానరైతులనుఉద్దేశించి తెలియ చేసారు ఉద్యాన అధికారి,బద్వేల్ జయ భరత్ రెడ్డి తెలిపారు






# పెన్షన్ అందిన వేళ...లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం



– 14వ వార్డులో నాగూర్ వలి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పెన్షన్ అందిన వేళ...లబ్ధిదారుల్లో ఆనంద హేళ నెలకొందని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని 14వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగూర్ వలి ఏపీలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖున పెన్షన్లను అందజేయడంతో దివ్యాంగులు,ఒంటరి మహిళలు, వితంతువులు,వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోలేనివిధంగాపెన్షన్లను అందజేస్తున్న ఘనతరాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. తనఅనుభవంతోరాష్ట్రాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. తన అద్భుత పాలనతో స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కలను సాకారంచేస్తున్నారనివెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడుస్ఫూర్తితోఎమ్మెల్యేషాజహాన్‌బాషా మదన పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని కొనియాడారు.

# ప్రైవేటు కళాశాలల్లో ఫీజులను నియంత్రించండి : విద్యార్థుల తల్లిదండ్రులను కాపాడండి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్య నియంత్రణ పర్యవేక్షణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని ది పేరెంట్స్ అసోసియేషన్ వారు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరులో ప్రైవేటు కళశాలలో ఫీజుల నియంత్రణ చేసి విద్యార్థి తల్లిదండ్రులను కాపాడాలని తెలిపారు. ఫీజుల నియంత్రణ, నియమ నిబంధనల అమలు చేయలేని బోర్డ్ ఆఫ ఇంటర్మీడియట్ రద్దు చేయాలి. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలి. రాష్ట్రంలో రేపటి నుండి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 2648 పైచిలుకు ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యాల ఫీజుల దోపిడీ నుండి విద్యార్థి తల్లిదండ్రులను కాపాడాలి. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ విద్యా నియంత్రణ పర్యవేక్షణ చట్టం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో 2024–2025 నాటికి మొత్తం 3305ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల లు ఉన్నాయి. అందు లో 447 ప్రభుత్వ పాఠశాల అనుసంధానం గా మరో 210 హై స్కూల్ ప్లస్ కళాశాలలు మాత్రమే ఇందులో ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధన మేర నాలుగు గ్రూపు లు, ఒకేషనల్ గ్రూపులలో సుమారు రెండు లక్షల మంది పైగా విద్యార్థు లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. మిగిలిన 2648 పై చిలుకు ప్రైవేట్ కళాశాలలో సుమారు 8 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు .బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఏర్పడిన నాటినుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటు పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య అందించే విషయంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పూర్తిగా విఫలం కావడం సిగ్గుచేటు అయిన విషయం గా తెలియజేస్తున్నా ము. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఎంపీసీ లేదా బైపిసి ఏదో ఒక గ్రూపు మాత్రమే ఏర్పాటు చేయడం ఆ గ్రూపులకు బోర్డు నిబంధనలకువిరుద్ధంగాతరగతులకు అనుమతులు ఇవ్వడంపైవిద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు ఫీజులు దోపిడీ చేయడంపై విచారణ జరపాలి. నిబంధనలుఅమలుచేసేవిషయంలో ఇంటర్మీడియట్ బోర్డ్ వైఫల్యాలపై సమగ్ర విచారణ చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపుల విద్యార్థుల నుండి ఫీజులు నాలుగు లక్షల 50 వేల రూపాయలు వసూలు చేస్తూ ఫీజు లు దోపిడీ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా అక్రమంగా హాస్టలను ఏర్పాటు చేయడం, కళాశాల సమయములో కోచింగ్ సెంటర్లను నిర్వహిం చడంపై ప్రభుత్వం విచారణకు నిబంధనల అమలకు ఆదేశాలు జారీ చేయాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు కోరుచున్నాము.

# కోళ్లబైలులో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ



– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని కోళ్లబైలు పంచాయతీలో మంగళవారం టిడిపి ఇన్చార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఇందులో భాగంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్ నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎక్కువ మొత్తంలో పెన్షన్లను అందజేస్తున్న రాష్ట్రం ఏపీ నేనన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవ్వ,తాతలు, వితంతువులు,దివ్యాంగుల కష్టాలను ప్రత్యక్షంగా చూసి పెన్షన్లను అమాంతం పెంచి వారికి అండగా నిలిచారన్నారు.తన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు.ఆయన సారధ్యంలో నియోజకవర్గం మున్ముందు మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్ మాస్రూర్,టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,కోళ్లబైలు ఉప సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి,డి.రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్,మోహన్ రెడ్డి,పూజారి అంజి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి


మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎద్దుల విజయ సాగర్



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నందలూరు గ్రామ పంచా యతీలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం చేపట్టిన పశువుల తొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది, దీనికి ముఖ్యఅతిథిగా రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం మొదలైంది అని, పశువుల కి, మూగజీవులకి దాహం తీర్చుటకు వసతి కల్పించడం చాలా గర్వకారణం అని, ఇలాంటి కార్యక్రమాల వల్ల దాహం తీర్చడం గర్వకారణం ప్రతి ఒక్క రైతులు ప్రతి ఒక్కరు వినియోగించు కోవలసినదిగా కోరుచు న్నాము, ఈ కార్యక్రమానికిఎం.పి.డీ.ఒ.రాదాకృష్ణ, సర్పంచ్ రాము , టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల టిడిపి క్లస్టర్ ప్రవీణ్, పాటూరు టిడిపి అధ్యక్షుడురమేష్‌నందలూరుగ్రామ పంచాయతీసెక్రటరీ శ్రీనివాసులు, ఉపాధి ఏబీఎన్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి , ఉపాధి కూలీలు, స్థానికులు పాల్గొన్నారు.

# 7వసారి రక్తదానం చేసిన చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామ జయ చంద్ర

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లె మండలంలోనిచిన్నగొల్లపల్లె గ్రామసర్పంచ్‌రామా జయచంద్ర అత్యవసర సమయంలో రామాపురం మండలం నాయనివారిపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్త చిట్టా రాజు మదన్మోహన్ కుమారుడు ఆరోగ్య పరిస్థితి సరి లేక రక్తం కావాలని కోరగా వెంటనే స్పందించి ఆయన రక్తం దానం చేసారు, అడిగిన వెంటనేరక్తదానంఇస్తానుఅన్నిస్పందించినసర్పంచ్‌రామా జయచంద్రకు అభినందనలు....తెలిపారు సమాజం పట్ల అంకిత భావంతో సేవ చేయడం హార్శించదగ్గ విషయం అన్ని మదన్మోహన్ అభినందించారు.




# సిద్దవటం కోటలో బాసి ఖుద్బా వేడుకలు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలకేంద్రమైన సిద్దవటం కోటలో మంగళవారం బాసి ఖుద్బా వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రంజాన్ వేడుకలు జరుగగా కడప జిల్లా వ్యాప్తంగా ముస్లిం సహోదరులు మరుసటి రోజున బాసి ఖుద్బా వేడుకలను జరుపుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి అన్నపానీయాలను వెంట తెచ్చుకుని కోటలో ఆరగించి సంతోషంగా గడిపారు. మొదటి మండపం, పార్కులు, రెండవ మండపం, సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గా, రాణి మహల్, రాజ మహల్ వంటి కట్టడాలు ఉన్న ప్రాంతాలలో కుటుంబసభ్యులతో గడిపారు. అనంతరం సాయంత్రం వారి గమ్యాలకు బయలుదేరారు.



# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు


**నందలూరు మేజర్ న్యూస్ :** మార్చి నెల 17 వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నందలూరు మండలం లో ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలను మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు డిప్యూటీ విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నందలూరు కస్టోడియన్ నందలూరు హై స్కూల్ పరీక్షా కేంద్రం చీఫ్ షేక్ రౌఫ్ బాష మాట్లాడుతూ మంగళవారం నాడు చివరి పరీక్షకు మండల వ్యాప్తంగా 5 పరీక్షా కేంద్రాల్లో 670 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 667 మంది విద్యార్థులు హాజరయ్యారు, ముగ్గురు గైర్హాజరైనట్లు, అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఒకరు హాజరైనట్లు, పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించామని తెలిపారు. సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్ మెంటు అధికారి దండు సుబ్బారెడ్డి., నాన్ టీచింగ్ సిబ్బంది ముస్తకీ బాష, జాకీర్ హుస్సేన్ల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నసూపరింటెండెంట్‌రౌఫ్ బాష

# పదవి విరమణ ప్రతి ఉద్యోగి తప్పనిసరి

వైద్యాధికారి డాక్టర్ శివకుమార్



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని మాధవరం ప్రైమరీహెల్త్ సెంటర్ విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ హెల్త్ నర్సు జయసార కాంతామని మార్చి 31వ తేదీన తన పదవీ విరమణ చేశారు మంగళవారంప్రైమరీ హెల్త్ సెంటర్ లో సన్మాన సభ ఏర్పాటు చేసి ఆమెను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగ పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని వైద్య వృత్తిలో అందరికీ ఆదర్శంగా నిలబడి వృత్తినే దైవంగా భావించి విధుల పట్ల అంకిత భావంతో పని చేశారని పని భారమైన కూడా ఏ రోజు కూడా అలసట లేకుండా వృత్తిని నమ్ముకొని పనిచేసిన గొప్ప వ్యక్తి ఈమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని వైద్య సిబ్బందికి సూచించారు మహిళ వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ గార్లదిన్నె,, గుత్తి తదితర ప్రైమరీ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహించి వైద్యరంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని పీహెచ్సీలో విధులు పట్ల అలసట లేకుండా ఫీల్డ్ వర్కులో విధులు నిర్వహించాలని ఆమెను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు మురళి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, సూపర్వైజర్ రమణ,, జ్యోతి, మహబూబ్ బాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేస్తున్న ఎంపీడీవో దిలీప్ కుమార్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :**

రానున్న మూడు నెలలు వేసవిని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులు చేయుచున్న కూలీలందరూ వడదెబ్బ బారిన పడకుండా ఉండడానికి ముందు జాగ్రత్తగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ ఓఆర్ఎస్ పాకెట్స్ ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేసినట్లు ఏపీఓ వెంకటేష్ పేర్కొ న్నారు.ఈ సందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఫీల్డ్‌లో తప్పనిసరిగా నీడ,నీరు పని ప్రదేశంలో జాగ్రత్తలు పాటించాలని తెలియ జేశారు. ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగుజాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని దినాలలో తప్ప నిసరిగాఓఆర్ఎస్ప్యాకెట్లను అందజేయాలన్నారు.



# జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా వీరబల్లి వెంకటరమణ

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా వీరబల్లి వెంకటరమణ ను నియమించినట్లు చేతివృత్తుల జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి కు చెందిన వీరబల్లి వెంకటరమణ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన జిల్లా అధ్యక్ష పదవి అందించినందుకు జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున కు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే మండల అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేసి చేతి వృత్తి చేసే ప్రజల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి వాటిని పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వీరబల్లి వెంకటరమణకు పలువురు అభినందనలు తెలియజేశారు

# శ్రీ కోదండ రామాలయంలో కోయిలాళ్వార్ తిరుమంజనం





**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు ఆలయానికి వస్తున్న భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక భావనలు ప్రతిధ్వనించే నిమిత్తం మంగళవారము కోదండ రామాలయంలో టీటీడీ పర్యవేక్షకులు, అర్చకుల ఆధ్వర్యంలో కోయిలాల్వార్ తిరుమంజన సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుగంధ ద్రవ్యాల మిశ్రమ చూర్ణముతో సంప్రోక్షణ చేసి శుద్ధి చేశారు. ఆలయంలోని గర్భాలయము, ఆంజనేయస్వామి, గరుత్మంత ప్రాంగణము, పై కప్పు, గోడలు స్వామివారికి ఉపయోగించే పూజా సామాగ్రి, అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. నామకోపు, శ్రీ చూర్ణం, పసుపు, కస్తూరి ,పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ, తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన మిశ్రమాన్ని ఉపయోగించి శుద్ధి చేశారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రవేశం గావించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు రాఘవ చార్యులు, నరసింహచార్యులు, శ్రవణ్ కుమార్, పవన్ కుమార్ ,మనోజ్ కుమార్, ఆలయ సిబ్బంది రాజేంద్ర నాయక్, ప్రవీణ్, వినోద్, రామ నర్సింహులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశుభ్రత పై తీరుమారని చిట్వేలి మండల అధికారులు

### - దేవుడా మీరైనా ప్రభుత్వ ఆదేశాలకు స్పందించేటట్లు వీరి తీరు మార్చండి అయ్యా



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పరిసరాల పరిశుభ్రత గురించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ సేవ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం కచ్చితంగా రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు పరిశుభ్రత పైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ ఉంటే ముఖ్యమంత్రి ఆదేశాలకు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు విలువ లేని విధంగా అధికారుల ప్రవర్తిస్తూ ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది మండల కార్యాలయాల సముదాయం ముఖ్యంగా అంబేద్కర్ సర్కిల్ లో రాపూర్ కు వెళ్లే మార్గంలో ప్లాస్టిక్ వ్యర్థాలు మెయిన్ రోడ్డు ప్రక్కనే భారీ స్థాయిలో ఉన్నప్పటికీ అక్కడ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు అలాగే తాసిల్దార్ కార్యాలయం వెనక భాగం గృహ నిర్మాణ శాఖ కార్యాలయ పరిసరాలు వీఆర్వో కార్యాలయం ముందు భాగం ఇలా దాదాపు చాలా కార్యాలయాలు అపరిశుభ్రతకు తావిస్తుంటే స్పందన మాత్రం నామమాత్రంగా ఉండడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ఆదేశాన్న పాటించాల్సిన అవసరము అధికారులకు లేదా ప్రభుత్వం మాత్రం స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 2047 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలని ప్రయత్నం చేస్తూ ఉంటే అన్ని రంగాలలో ఇలా మండల స్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రస్థాయిలో విమర్శలకు తావిస్తున్నది వెంటనే జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** వేసవి దృష్ట్యా పిల్లలు ఈత కొట్టడానికి బావులు,చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల భారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటి పూట బడు లు,పదవతరగతి పరీక్షలు ముగిసిన క్రమంలో పిల్లలు ఎక్కువగా వేసవిలో చేపలు పట్టుటకు,సేద తీరడానికి స్విమ్మింగ్ ఫూల్,చెరువులు,బావుల వద్దకు వెళుతుంటారు.అవి ఎంత లోతు వున్నాయో తెలియక,అందులో రాళ్లు,బురద, తీగలు వుండటంతో అందులో చిక్కుకుని ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. అందుచేత పెద్దలు,ఈత వచ్చిన వారి పర్యవేక్షణలో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



ఎస్సై రామకృష్ణ

# పెనగలూరు మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పర్యటన



**పెనగలూరు, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలం, ఓబిలి ,అనంతంపల్లి గ్రామాలలో పర్యటన చేసిన అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు పింఛన్ 4వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తిస్థాయి వైకల్యం ఉన్నవారికి, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెలకు 15 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని తెలియజేస్తూ అరవ శ్రీధర్ చేతుల మీదుగా పెన్షన్ పంచారు. అంతేకాకుండా వేసవికాలంలో మూగ జీవాల దాహాన్ని తీర్చేందుకు ముందస్తుగా యపాటివారి పల్లి అనంతంపల్లి గ్రామాలలో నీటి తొట్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రజలు కూడా ఇటువంటి కార్యక్రమాలలో నిమ్నాతులు కావాలని తెలియజేశారు.

# ల్యాండ్ కన్వర్షన్ కోసం రైతు పట్టా భూమిని పరిశీలించిన కడప ఆర్డీవో



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని టక్కోలు గ్రామ రైతు తన పట్టా భూమిని ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా మంగళవారం కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పరిశీలించారు. టక్కోలు గ్రామానికి చెందిన దుంపల అశోక్ రెడ్డి సర్వే నెంబర్ 429/1, 429/2, 430 లలోని తన పట్టా భూమి 4 ఎకరాల85సెంట్లలోఅగ్రికల్చర్ గౌడౌన్ నిర్మాణంకొరకు ల్యాండ్ కన్వర్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకుకడపఆర్డీవో పరిశీలించి రైతు పట్టా భూమి హద్దులు పరిశీలించారు. మండల అధికారులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో ఏర్పాటు చేసినపదవ తరగతి పరీక్షలు 4 పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశామని అందులో ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బురకాయలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు గురుకులంలో గత నెల 17 న ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్‌పరీక్షలుమంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయని అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశామని మండలంలో ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రశాంతంగా ముగిసాయని ఎంఈఓ వెంకటరమణ తెలిపారు.

